క్లుప్తంగా

ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వకు నీటి విడుదల నిలిపివేత

గుర్రంపోడు : పుట్టంగండి వద్ద ఏఎమ్మార్పీ లిఫ్టు మోటార్ల మరమ్మత్తుకు గురికావడంలో ప్రధాన కాల్వకు నీటి విడుదల మూడు రోజులుగా నిలిచిపోయింది. దీంతో తమ పంట పొలాలు పొట్టదశలో తడారి పోతున్నాయని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మరమ్మతులకు మరో మూడు రోజుల సమయం పట్టవచ్చునని అధికారులు అంటున్నారు. వాస్తవంగా వారబందీగా నీటిని విడుదల చేయాల్సి ఉన్నా ఇప్పటి వరకు నిరంతరంగా నీటిని విడుదల చేస్తున్నామని, మరమ్మతులు పూర్తికాగానే నీటిని విడుదల చేస్తామని రైతులు సమయమం పాటించాలనిఅధికారులు కోరుతున్నారు.

ఆరోగ్య శ్రీ పేదలకు వరం

మిర్యాలగూడ అర్బన్ : ఆరోగ్య శ్రీ సేవలతో వైద్య రంగంలో పేదలకు మెరుగైన వైద్యం అందుతుందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. పట్టణంలోని అశోక్‌నగర్‌లో గల వర్షిత మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలో మంగళవారం ఆరోగ్యశ్రీ సేవలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వర్షిత హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కూటాల రాంబాబు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, స్థానిక కౌన్సిలర్లు ఇలియాజ్, దయ్‌బాస్కర్‌గౌడ్, ములగం రమేష్, అమృతం సత్యం, గొంగటి సైదిరెడ్డి , డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మెడికల్ అసోషియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్ ఉన్నారు.

ఆగ్రో ఆయిల్ పరిశ్రమ ఆపాలని వినతి

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ మండలం దిరావత్ తండా, సామ్యా తండా పరిధిలో ఉన్న రాయపూడి ఆగ్రో ఆయిల్ ఇండస్ట్రీని తక్షణమే ఆపాలని కోరుతూ లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ పరిశ్రమ వల్లన పొలాలు, జీరు కలుషితం అవుతున్నాయని, ప్రజల ఆరోగ్యం పూర్తిగా దెబ్బ తింటుందని ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ పరిశ్రమను ఆపాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సంఘం నాయకులు సిద్దునాయక్, చందు నాయక్ తదితరులున్నారు.

ఆరోగ్య తెలంగాణే కేసీఆర్ లక్ష్యం

అడవిదేవులపల్లి : ఆరోగ్యమైన తెలంగాణే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని బంగారికుంట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. హామీలను వంద శాతం అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర కృష్ణాకాంత్‌నాయక్, సర్పంచ్ కుర్ర సుజాత, పంచాయితీ కారర్యదర్శి రవి, నాయకులు శ్రీనునాయక్, అంజి, రంగా, రాజు, బాలు, కసన, సీతారాం, స్వామి, మునీ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్స్ ప్రీమియర్ లీగ్‌లో మిర్యాలగూడ జట్టు విజయం



కప్ అందజేస్తున్న కోదాడ ఎమ్మెల్యే

మిర్యాలగూడ అర్బన్ : ఉమ్మడి నల్లగొండ జిల్లా డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో మిర్యాలగూడ డాక్టర్స్ జట్టు విజయం సాధించింది. ఇటీవల కోదాడలో నిర్వహించిన టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన మిర్యాలగూడ డాక్టర్స్ జట్టు విజేతగా నిలిచింది. దీంతో విజేతలకు కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేతుల మీదుగా బహుమతిని జట్టు కెప్టెన్ డాక్టర్ శేఖర్‌రెడ్డి కి అందజేశారు.

108వెండి తమలపాకులు బహూకరణ

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని మెయిన్ బజారులోని శ్రీరామ మందిరంలో మంగళవారం ఆంజనేయస్వామి ఆలయానికి మారం నర్సయ్య–రాజేశ్వరీ దంపతులు 108 వెండి తమలపాకులను బహూకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు తల్లం అశోక్, కార్యదర్శి రంగా లింగయ్య, సభ్యులు రేపాల అంతయ్య, జి. శేఖర్, సీహెచ్ లింగయ్య, కె. మల్లయ్య, రాంమ్మూర్తి, వి. వెంకటేశ్వర్లు, శేఖర్, మురళిసింగ్, వెంకటేష్, కృష్ణయ్య పాల్గొన్నారు.

ఆత్మరక్షణ కోసం కరాటే

కొండమల్లేపల్లి : ఆత్మ రక్షణ కోసం కరాటే శిక్షణ అవసరమని ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని రెయిన్ బో, సాంస్కృతి, నాగార్జున పాఠశాలలకు చెందిన 12మంది విద్యార్థులను మంగళవారం ఎంపీపీ అభినందించారు. ఈ సదర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ జగన్‌నాయక్, ఉప సర్పంచ్ మంగ్యానాయక్ పాల్గొన్నారు.

సైన్స్‌ఫేర్‌తో విద్యార్థులకు మనోవిజ్ఞానం



మిర్యాలగూడ : విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిట్స్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు



హాలియా : చల్మారెడ్డిగూడెంలో సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



కొండమల్లేపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో..



హాలియా : పిట్టలగూడెం జెడ్పీహెచ్చ్‌ఎస్‌లో..



నాగార్జున సాగర్ : విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిట్స్

మిర్యాలగూడ : సైన్స్ ఫేర్‌ను నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న మనో విజ్ఞానం పెరుగుతుందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్ఆర్ ప్రైమ్ పాఠశాలలో జాతీయ సైన్స్ ఫేర్ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఫేర్‌ను ఆయన ప్రారంభించి విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రాజెక్టు పరికరాలను పరిశీలించారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే భాస్కర్‌రావు అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు సురెకారపు ఉదయ్‌భాస్కర్‌గౌడ్, రమేష్, పాల్గొన్నారు.

మినా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో..

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని స్థానిక మినా మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎండీ మహమ్మద్ అలీ సివి.రామన్ చేసిన విశేష సైన్స్ ఫలితాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం సైన్స్ డే సందర్భంగా ఎడ్యుకేషన్ సాఫ్ట్‌వేర్ సంస్థలో ఉద్యోగ అవకాశాలు పొందిన విద్యార్థులకు నియామకపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ షహలాబుతుల్, ప్రిన్సిపాల్ డాక్టర్ నేతల పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్‌ఫేర్ ఎంతో దోహదపడతాయని మండల విద్యాధికారి ఎం. బాలాజీనాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బకల్‌వాడీ పాఠశాల, శ్రీచైతన్య, యద్గార్‌పల్లి జెడ్పీహెచ్ఎస్, కేశవనగర్‌లోని చైతన్య పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పలు పాఠశాలలో సైన్స్ టాలెంటెస్ట్, వక్తిత్వ పోటీలు, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థి విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు మోతీలాల్, బాబు, ఉపాధ్యాయులు పార్వతమ్మ, మధుసూదన్, విజయ భాస్కర్‌రెడ్డి, రాహెల్‌కుమారీ, చంద్రకళ, శశిధర్ రెడ్డి, సునీత, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, సైన్స్ ప్రయోగాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు కె.శ్రీనివాస్, డి.బాలోజీ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రామ్మోహన్, చంద్రమణి, నాగరాజు, కరీం, శంకర్, షాబుద్దీన్, సరోజినీదేవి, రమాదేవి, గీతారమణి, కృష్ణ, షబ్బీర్, శ్రీను, షాహీన్‌బేగం, సైదులు, శాంతి, కన్వర్‌లాల్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, విజేత డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేఎన్ఎం కళాశాల ప్రిన్సిపాల్ భిక్షమయ్యగౌడ్, అకాడమి కో ఆర్డినేటర్ వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్లు నర్సింగ్ కోటయ్య విజేత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తెడ్ల ధనుంజయ, నాగయ్య, జ్యోతి పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : మహాత్మాజ్యోతి రావు పూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడినతరగతుల గురుకుల విద్యాలయంలో మంగళవారం సైన్స్‌డేను ఘనంగా నిర్వహించారు. సీవీరామన్(చంద్రశేఖర వేంకట రామన్)చిత్రపటానికి పూలమాల వేసి నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ రజినీకాంత్ పాఠశాల, కళాశాలల ఉపాధ్యాయ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

హాలియా : విద్యార్థుల మేధస్సుకు సైన్స్‌ఫేర్ మరింత పదును పెడుతుందని ఎంఈఓ బాలునాయక్ అన్నారు. జాతీయసైన్స్ దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలోని లక్ష్యా ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్‌ఫేర్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్స్‌ను ఎంఈఓ బాలునాయక్ పరిశీలించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అదే విధంగా అనుముల మండలంలోని చల్మారెడ్డి గూడెం, చింతగూడెం ఉన్నత పాఠశాలలో, పట్టణంలోని టైం స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పలు ప్రయోగాలు చేశారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్యా పాఠశాల చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్లు సతీష్, విజయభాస్కర్‌రెడ్డి, ప్రిన్స్‌పాల్ అనుముల శ్రీనివాస్, చల్మారెడ్డిగూడెం, చింతగూడెం పాఠశాల ఉపాధ్యాయులు అమృతయ్య, మందా సైదులురావు గౌతమ్, రామకృష్ణ, వడ్యా సునీత, శ్యామలాదేవీ, తీగల మల్లిఖార్జున్, సీఆర్పీ శ్రీనివాస్, వైస్ ప్రిన్స్‌పాల్ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

గుర్రంపోడు : మండలంలో పలు ఉన్నత పాఠశాల ల్లో అంతర్జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పిట్టలగూడెం, పోచంపల్లి, జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు పలు రకాల సైన్స్ పరికరాలు, ప్రయోగాలను ప్రదర్శించారు. ప్రదర్శనలోని అంశాలను విద్యార్థులు ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ హెచ్ఎం చేరుపల్లి శ్రీనివాస్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు.అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సముద్రాల శ్రీనయ్య, జనార్దన్ రెడ్డి, కొర్ర లోక్యనాయక్, కళమ్మ, నీరజ, లక్ష్మి, చంద్రయ్య, దేవకుమార్, అశోక్‌కుమార్, సైదానాయక్, ఎబినైజర్ పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

● ఎమ్మెల్యే రవీంద్రకుమార్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట : గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం 'మన ఊరు – మన ప్రభుత్వం – మన పథకాలు' కార్యక్రమంలో భాగంగా చందంపేట మండల కేంద్రంలో సుమారు రూ.2.53కోట్లతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఆర్‌అండ్‌బీ కంబాలపల్లి రోడ్డు నుంచి అచ్చంపేట పట్టి వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోసుల కవితఅనంతగిరి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, గోవిందుయాదవ్, సర్పంచులు రమేశ్, కొండల్‌రెడ్డి, నారాయణరెడ్డి, రామకృష్ణ, నాయకులు ఎండి.మమ్ము, గోసుల శివ, వాసుదేవులు, శ్రీశైలం, చామల్‌రావు, సోను, నాగేశ్, రాములు, శ్రీను, సోమ్లా, నార్యనాయక్, తిరుపతిరావు, కృష్ణ పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబాన్ని ఆదుకుంటాం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : మృతిచెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా ఆదుకుంటుందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం అడవిదేవులపల్లి మండలం బాల్నేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త జక్కుల వెంకటేశ్వర్లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా పార్టీ నుంచి మంజూరైన రూ.2లక్షల చెక్కును ఆయన మృతుడి భార్య జక్కుల హరితకు స్థానిక ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమావత్ భీమానాయక్, వింజం రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి

దేవరకొండ : మున్సిపాలిటీ అభివృద్ధికి పాలకవర్గం సహకరించాలని మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ అన్నారు. మంగళవారం మంగళవారం మున్సిపాల్ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డుల్లో అభివృద్ధి పనులకు సంబంధించి ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయా వార్డుల కౌన్సిలర్లు ప్రస్తావించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ రాహత్‌అలీ, కమిషనర్ వెంకటయ్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ నర్సింహ

ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాం తనిఖీ



పెద్దవూర: ఊట్లపల్లిలో సైన్స్ ల్యాబ్‌ను పరిశీలిస్తున్న స్టేట్ టీమ్ సభ్యులు

పెద్దవూర : మండలంలోని ఊట్లపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రామ్‌ను స్టేట్ టీం సభ్యులు లక్ష్మీనర్సింహామూర్తి ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్, పీరియడ్ ప్లాన్, 45నిమిషాల తరగతి గది పరిశీలన చేశారు. ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాం అమలు తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్‌డే లో భాగంగా విద్యార్థులు తయారు చేసిన ప్రయోగ పరికరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎల్ రాంబాయి, ఉపాధ్యాయులు ప్రమీల, ఉపేంద్రమ్మ, సుధారాణి పాల్గొన్నారు.

ఆర్టీసీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



వికలాంగులకు బస్ పాస్‌లు అందజేస్తున్న డీఎం

మిర్యాలగూడ టౌన్ : ఆర్టీసీ సంస్థ ద్వారా ప్రయాణికులు కల్పించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్ అన్నారు. మంగళవారం ఆర్టీసీ బస్టాండ్‌లో వికలాంగులకు ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసి ఉచిత బస్ పాస్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంటు ట్రాఫిక్ మేనేజర్ సంధ్యారాణి, స్టేషన్ మేనేజర్ బిక్షమమ్మ, కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పరంగి నాగేశ్వర్‌రావు, సీఐ జనరల్ జనార్ధన్, బస్సు పాసు కౌంటర్ సిబ్బంది విజయలక్ష్మి, సోమయ్య తదితరులున్నారు.

16న టెండర్లకు చివరి గడువు

మిర్యాలగూడ ఆర్టీసీ డిపోలో 9స్లాళ్లకు ఈ టెండర్లు, మరో రెండు స్లాళ్లకు యాక్షన్ కింద ఈ నెల 16వ తేదిన టెండర్లకు చివరి తేది అని ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్ అన్నారు. మంగళవారం స్థానిక చాంబర్స్‌లో విలేకరులతో మాట్లాడారు. ఈ 11 టెండర్లల్లో ఒకటి మాత్రమే ఎస్టీ రిజర్వేషన్ ఉంటుందన్నారు. తిరిగి 16న టెండర్లు ఓపెన్ చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా అవుట్ సోర్సింగ్ కింద దరఖాస్తులు కోరుతున్నామన్నారు. బస్సు పార్కింగ్‌కు 3, ఆయిల్ టాప్‌కు 3, స్వీపింగ్, క్లీనింగ్, పంపింగ్‌కు 12 మందిని అవుట్ సోర్సింగ్ కింద తీసుకునేందుకు ఈనెల 16వ చివరి గడువు ఉందన్నారు.

'ప్రజల వద్దకు ఆర్టీసీ '

మిర్యా లగూడ టౌన్ : పట్టణంలోని లారీ యార్డు వద్ద 'ప్రజల వద్దకు ఆర్టీసీ' కార్యక్రమాన్ని మంగళవారం ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్ ఆధ్వర్యంలో న్విహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రయాణికులు ఆంజనేయులు, జగదీశ్వర్‌రెడ్డి, రాజయ్య, అశోక్, కృష్ణారెడ్డి, రాములు పాల్గొన్నారు.

టైలరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



హాలియా : ర్యాలీ నిర్వహిస్తున్న టైలర్లు

హాలియా : టైలరింగ్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు ఆదిమూలం ఆంజనేయులు అన్నారు. స్థానిక అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ టైలరింగ్ దినోత్సవాన్ని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమలో ఆ సంగం అధ్యక్షుడు ఆంజనేయులు, గౌరవ అధ్యక్షుడు కొంగరి రవి, గడ్డం రమణయ్య, కార్యదర్శి చైతన్యనాయక్. కోశాధికారి హరిబాబు, గౌరవ సలహాదారు కృష్ణయ్య, శంకర్, యాదగిరి, వెంకటేశ్వర్లు, చారి, బ్రహ్మాచారి, శంకర్, శ్రీనివాస్, కృష్ణయ్య, శ్రీనివాసచారి, మహిళా అధ్యక్షురాలు రమణ, శ్రవంతి, జ్యోతి, పార్వతి ఉన్నారు.

దేవరకొండ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ టైలర్స్ డేను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్స్ డే జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో టైలర్లను ఘనంగా సత్కరించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటి మాట్లాడారు. అనంతరం టైలర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాస్కర్, తాళ్ల సురేష్, క్రాంతి, వెంకటేశ్వర్లు, నేనావత్ కుమార్, బుడిగ వెంకటేశ్, అనీల్, శ్రీకాంత్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ నివారణకు చర్యలు చేపట్టాలి

హాలియా : ప్రతి విద్యాసంస్థలో ర్యాగింగ్ నివారణకు చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ అనుముల మండలశాఖ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్య విద్యార్థిని ప్రీతి, బీటెక్ విద్యార్థినీ రక్షిత మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ వారి ఆత్మలకు శాంతి చేకూరాలని టీఎస్‌యూటీఎఫ్ అనుముల మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి పట్టణంలో ప్రధాన రహదారిపై కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ప్రధాన సెంటర్‌లో ప్రీతి, రక్షిత చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వడ్యా రాజు, అనుముల మండల అధ్యక్షుడు మన్నెం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు మచ్చ సునిత, కోశాధికారి సలిగంటి ప్రతాప్, సీనియర్ యూటీఎఫ్ సభ్యులు కోడుమూరి వెంకట్రామ్‌రెడ్డి, వీరాసింగ్, నూకబత్తిన సురేష్, ఓరుగాల సరిత, మన్నెం సౌజన్య, తిరుమలగిరి సాగర్, పెద్దవూర మండల టీఎస్ యూటీఎఫ్ బాధ్యులు తదితరులు ఉన్నారు.



ప్రీతి, రక్షిత చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

మిర్యాలగూడ : అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీఐటీయూ దామరచర్ల మండల కన్వీనర్ బైరం దయానంద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ ప్రాజెక్టు అధికారికి ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక ఉద్యమాలు చేసినప్పటికీ వారి న్యాయమైన కోర్కెలు నెరవేరడం లేదన్నారు. పరిష్కరించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 1, 2, 3 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు. సీఎం కేసీఆర్ అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశారన్నారు. అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత లేదన్నారు. ఇప్పటికైన ప్రభుత్వాలు స్పందించి అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం అమలులో లోటుపాట్లు



బహుమతులు అందజేస్తున్న ఎన్ వేణుగోపాల్

మిర్యాలగూడ : ప్రభుత్వాలు మారినప్పుడల్లా రాజ్యాంగం అమలులో అనేక లోటుపాట్లు జరుగుతున్నాయని వీక్షణ పత్రిక సంపాదకుడు ఎన్.వేణుగోపాల్ అన్నారు. మంగళవారం స్థానిక శాంతినికేతన్ డిగ్రీ కళాశాలలో జ్యోతి ఆస్పత్రి సహకారంతో ప్రజా సైన్స్ వేదిక, ప్రొగ్రెసివ్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగం అమలు తీరు– సవాళ్లు అనే సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన సంస్థలు కూడా తమ బాధ్యతలను విస్మరించి ప్రభుత్వాలకు అనుకూలంగా మారుతున్నాయనే అనుమానాలు లేకపోలేదన్నారు. విద్యార్థులు రాజ్యాంగాన్ని చదివి అర్థం చేసుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసైన్స్ వేదిక నాయకులు కొండారెడ్డి, కందుకూరు సుదర్శన్, జెవీవీ జిల్లా కార్యదర్శి అమరయ్య, విద్యావంతుల వేదిక జాతీయ నాయకులు అంబటి నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి డీఎస్ఎస్ఆర్.కృష్ణ, రాష్ట్ర నాయకులు హరికృష్ణ, ప్రొగ్రెసివ్ ఫోరం నాయకులు కస్తూరి ప్రభాకర్, జ్వాలా, డాక్టర్ సాహితి, భిక్షమయ్య, డాక్టర్ రాజు, శాంతినికేతన కళాశాల ఇన్‌చార్జ్ కోల శ్రీనివాస్, వివిధ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

నిజాం పాలనకు చరమగీతం పాడాలి

డిండి: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కొనసాగిస్తున్న నిజాం పాలనకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో చరమగీతం పాడాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జీ నేనావత్ బాలూనాయక్ ప్రజలకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని గోనకొల్, జేత్యతండా, కాల్యాతండాల్లో నిర్వహించిన హాథ్ సే హాత్ జోడో కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మరోసారి మోసం చేసి గద్దెనెక్కాలని చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో అర్హులైన దళితులకు దళితబంధే ఇవ్వని సీఏం కేసీఆర్ భారత దేశం మంతా దళితబంధు అమలు చేస్తాననడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, మండలాధ్యక్షుడు రాజేష్‌రెడ్డి, లక్పతినాయక్, ప్రసన్నకుమార్, దినేష్, లక్ష్మయ్య, మల్లేష్‌నాయక్, రాజేందర్‌రెడ్డి, భీముడు నాయక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నేనావత్ బాలూనాయక్

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

కొండమల్లేపల్లి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996–97 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థుల పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని మంగళవారం మండల కేంద్రంలోని సాయి కృష్ణా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా తమ పాఠశాల నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించుకున్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం వెంకట్‌రెడ్డి, నూరొద్దీన్, ఓంకారం, సత్తయ్య, రఘువీర్‌రెడ్డి, వెంకటమ్మ, రజిత, రేణుకరెడ్డి, సునితరెడ్డి, శోభ, వెంకటరమణ, హనుమంతు, భాస్కర్, శ్రీనివాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు



దేవరకొండలో మాట్లాడుతున్న రవీంద్రనాయక్

దేవరకొండ : ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి రవీంద్రనాయక్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దాదాపు రూ.22లక్షల కోట్ల మేరకు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన తండాలు, గ్రామపంచాయతీలను అభివృద్ధి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. మెడికో ప్రీతి మృతిపై కేసీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి ప్రీతి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు కేతావత్ లాలునాయక్, కర్నాటి సురేష్, జర్పుల కల్యాణ్‌నాయక్, ఏటి.కృష్ణ, నీలా రవినాయక్, గుండాల అంజయ్య, గాజుల మురళీ తదితరులున్నారు.

బంగారు తెలంగాణ కాదు.. బాధల తెలంగాణ

అడవిదేవులపల్లి : బంగారు తెలంగాణ కాదు –బాధల తెలంగాణగా మారిందని బీజేపీ రాష్ట్ర నేత సాధినేని శ్రీనివాస్‌రావు, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ భాణావత్ రతన్‌సింగ్ నాయక్ అన్నారు. మంగళవారం రాత్రి 'ప్రజా గోస– బీజేపీ భరోసా' కార్యక్రమంలో భాగంగా స్ట్రీట్ కార్నర్ శక్తి కేంద్రాల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణాలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కేంద్రం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వాగ్దానాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సీతారాం రెడ్డి, శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లు లింగంగారావు, మండల పార్టీ అధ్యక్షులు పెద్దింటి ఏడుకొండలు, పేదమాం భరత్, పులి విద్యాసాగర్, బైరు రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.